# మాలతిపెళ్ళి-మల్లెపూలు

వాణిశ్రీ




"గొంతు ఆర్చుకు పోతుండే తల్లీ. కాసిని ఐస్ పెట్టెలో నీళ్లు పొయ్యమ్మా! చచ్చి నీ కడుపున పుడతాను" అంటుంది ఎండకి తాపంతో తపిస్తున్న ముసలమ్మ. అసలీ ముసలోళ్లు పెళ్లిళ్లకి రాకపోతేనేం. అయినా వాళ్లింట్లో రోజూ ఐస్ నీళ్లే తాగుతుందా?

"బంతిలో వెయ్యడానికి ఏం చేశావు? లడ్లా? అరిసెలా? ఏదీ ఒకటి తెచ్చిపెట్టు" అంటాడొక తిండిపోతు.

"నా లుంగీ ఎక్కడుందో? ఏమో! గంట నుంచీ కన్పించడం లేదు. ఇడుగో నేవ్... నా లుంగి చూశావా? చారలు... చారలుంటాయి"

"తల క్రింద దిండు లేకపోతే నిద్రపట్టి చావదు లోపల ఒకదిండు తెచ్చిపెట్టమ్మా!"

"వంటగదిలో వేణ్ణీళ్లున్నాయా?"

"ఆకలి మండి పోతోంది ఇంత వరకూ టిఫిన్ కు గతి లేదు." ఎవర్నేమనేట్లు? అందరూ చుట్టాలే. దయ్యాల్లా పట్టుకున్నారు.

మా అక్కయ్య పెళ్లయ్యేలోగా, ముందు నా పెళ్లయ్యేట్లుందని విసుక్కుంటున్నాను. సరిగ్గా అప్పుడే మా అమ్మమ్మ గుంటూరు ప్రయాణం అయ్యింది.

అక్కయ్యకు చేయించిన నెక్లెస్, ఇంకా ఏవో చిల్లర సామాన్లు తేవడానికి.

అమ్మమ్మకి తోడు నన్ను వెళ్లమన్నారు నాన్నగారు. నాకైతే ఇష్టంలేదు. అసలే ఎండ మండి పోతోంది. అమ్మమ్మ సంగతి నాకు బాగా తెలుసు. పీనాసి. ఐతే నాన్నగారు వెళ్ల మన్నప్పుడు వెళ్లకపోతే, అసలే చిరాకులో వున్నారు, పీపు చీరుకుపోతుందో ఏమోనని అయిష్టంగానే 'ఊఁ' అన్నాను.

నా నారింజ రంగు పట్టులంగా నలిగి పోతుందేమోనని బాధ, అప్పడే భోజనం చెయ్యడం, తర్వాత చాటుగా రెండు లడ్డూలు కుక్కడం వల్ల ఆయాసం, దారిలో రెండే ళ్లకి వస్తుందేమో ఎలాగా? అనే భయం.



కే టి కృష్ణమూర్తి ఆచార్యిగారి

"మేల్ మాయిల్ మందు"

నల్లరంగు, ఎఱ్ఱరంగు, పొడలు, దద్దులు, గజ్జి, మరియు పెద్దపీరు వ్యాపించినందున ఏర్పడు విసుగు పుట్టించు రణములు మొదలగు

దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి


వివరములకు

సిద్ధ డాక్టర్ కే టి. కృష్ణమూర్తి ఆచార్యి & సన్సు

5/22, మేల్‌మాయిల్ (PO) N A Dt

తల్లి ప్రేమకు

సాటి మరొకటి లేదు



ఉషా కుట్టు మిషన్లకి

సాటి మరేదీ లేదు

మీ ప్రేమ మీ కుటుంబానికి అవసరం

మీ ప్రేమని ఉత్తమంగా ప్రదర్శించేందుకు మీకు ఒక ఉషా కుట్టుమిషను కావాలి

ఉషా కుట్టు మిషనువల్ల మీకు కొన్ని సేవలు గలవుటయే గాక మీ కృషితో కొంత వ్యయము ఆదా చేయవచ్చును ఏ దువల్లననగా ఉషా మిషన్లు

- ... భముగా ... పాట్లు లేకుండా పొదుపుగా పని చేయునట్లు తయారు చేయబడినవి.
- ... తృప్తికరముగా పని చేయునట్లు ఎన్నో మార్లు తనిఖీ చేయబడి మామూలు కంటె ఎక్కువ కాలము పని చేయును
- మీరు ఎక్కడయున్నా మీకు అవసరమైనపుడల్లా మీ మిషనుకు సర్వీసు చేకూర్చుటకు మా మెకానిక్‌లు అందుబాటులో గలరు.
- చేతితోనూ కాలితోనూ కరెంటుతోనూ పని చేయుటకు వీలుగా అనేక నమూనాలలో దొరకును.

ధరలు — రు.250/- నుండి గలవు

SRIRAM

ఉషా నే కొనుక్కోండి—దాన్ని మించినది లేదు


## మాలతి పెళ్ళి — మల్లెపూలు

"నడవ్వేమే..." అని ముందుకు వెళ్ళింది అమ్మమ్మ.

"వచ్చేటప్పుడు రెండు శేర్లు మల్లెపూలు మర్చిపోకే అమ్మా! మల్లెపూలంటే మాలతికి ప్రాణం—" అంది అమ్మ.

"అలాగే లేవే... ఎన్ని సార్లు చెప్తావూ..." అని విసుక్కుంది అమ్మమ్మ.

గుంటూరు చేరేటప్పటికి నాలుగు దాటింది.

ఎండ ఏడా పెడా వాయించేస్తోంది.

బస్సు ఆగినప్పుడల్లా సోడాలు త్రాగుతున్నా, దాహం తీరటంలేదు.

బస్టాండు నుంచి బజారు అరమైలు కంటే ఎక్కువే వుంటుంది.

"రిక్షా ఎక్కుదాం." అన్నా.

మండి పడింది. "రిక్షానా!... ఏవన్నావ్?...ముసల్దాన్ని నేను నడుస్తుంటే, కుర్ర పిల్లవి నువ్వు నడవలేవా?" అని గద్దించింది.

నేను మొహం చిన్నబుచ్చుకుని నడక సాగించాను.

దార్లో కూల్‌డ్రింక్స్ షాపులు కన్పించాయి. షాపునిండా అద్దాలు బిగించి కళ్ళు చెదిరిపోయేట్లున్నాయి.

"అమ్మమ్మా! కూల్‌డ్రింక్ తాగుతానే" అన్నా.

"వెధవ్వేషాలెయ్యకు" అని కసురుకుంది.

నాకు ఏడుపొకటే తక్కువ. మా నాన్న యితే అడక్కముందే ఐస్‌క్రీమ్ ఇప్పించేవారు.

ఇంకొంచెం దూరం పొయ్యాక చెరుకు రసం స్టాల్స్ కన్పించాయి. "ఐస్ కలిపిన చల్లని చెరుకు రసం. గత సంవత్సరం పేరు పొందిన స్టాల్" అని అన్నిటి మీదా వ్రాసి వున్నాయి.

"చెరుకు రసమన్నా ఇప్పించవే..." అన్నా.

"ఛీ...ఛీ...అది త్రాగితే కలరా వస్తుంది. చూడు ఆ ఈగలు..." అంది అమ్మమ్మ.

నిజంగానే చెరుకు రసం తీసే గానగలో ఈగలు గుంపులు, గుంపులు వున్నాయి. ఈ జన్మలో చెరుకు రసం త్రాగ్గలనురా నాయనా! అనుకున్నాను.

ఈసారి అమ్మమ్మకి దాహం అయినట్లుంది. సోడా త్రాగి నాకూ ఇప్పించింది. వెళ్ళడం, వెళ్ళడం కంసాలి కొట్టుకే వెళ్ళాం.

ఆ కంసాలి అచ్చం సినిమాలో రమణారెడ్డి

లాగే వున్నాడు. వంట్లో చెంచా మాంసంలేదు ఈఎండల్లో ఎట్లా బ్రతుకు తున్నాడోఏమో!

మమ్మల్ని చూసీ, చూడగానే "అయిపోయింది, అయిపోయింది..." అన్నాడు.

మా అమ్మమ్మకి వాడు బాగా తెలిసినవాడిలాగే వున్నాడు. తిట్లు లంకించుకుంది "ఏవిట్రా అయిపోయింది నీ దేవసం ఇయ్యాలే పెళ్లి." అంది.

"అయిపోయింది." అన్నాడు మళ్లీ.

"పిచ్చి చచ్చినోడా! నువ్వెప్పుడు సరిగా అచ్చేడిశావు గనక" అంది.

'ఒకగంట.' అన్నాడు వళ్లన్నీబైటపెట్టి

"తొందరగా కానీ. బజారెళ్లొస్తా రావే..." అని రెక్కుచ్చుకుని లాగింది.

మా అమ్మమ్మ పీనాసి మనిషని నాకు తెలుసును కాని మరీ జిడ్డు అని అర్థమైపోయింది. ఏ వస్తువయినా వాళ్లు చెప్పిన దానికి సరిగ్గా సగానికి అడుగుతుంది వాళ్లేమో నివ్వెరపోయి 'ఇవ్వం' అనేస్తారు ఆ వస్తువుకోసం పదికొట్లు త్రిప్పుతుంది ఈవిడ బేరం చూసి, చూసి, తలనొప్పి వచ్చింది.

కంసాలి నెక్లెస్ ఇచ్చేసరికి ఆరు దాటింది.

పోనీ ఇప్పుడైనా రిక్షా ఎక్కిస్తుందేమో అని ఆశపడ్డాను.

ఆవిడగారు రిక్షా పిలిచేసూచనలేకన్పించలా.

ఖాళీ రిక్షాలు వచ్చినప్పుడు ఆశగా, అమ్మమ్మవంక చూసేదాన్ని. ఆవిడ ఎక్కడో చూస్తూ నడిచేది.

పూలకొట్లు చూడగానే, నాకు మల్లిపూలు జ్ఞాపకం వచ్చాయి.

"అమమ్మా! మల్లెపూలే! అమ్మ రెండుశేర్లు తెమ్మందిగా" అన్నాను.

అమ్మమ్మ మల్లెపూల కొట్లవంక చూసింది. "శేరు రూపాయి. శేరు రూపాయి.. రండి... రండి..." అని అరుస్తున్నారు. వాళ్లముందు రాసులుపోసి వున్నాయి పూలు.

"బస్టాండ్‌లో వుంటాయిగదే. ఇక్కడ్నుంచే మోతబరువెందుకు?" అంది.

నీరసంతో, చచ్చిచెడి బస్టాండ్ చేరాను.

బుట్టల్లో పూలు పెట్టుకుని మాలలు కట్టుకుంటూ "మూర పదిపైసలు...మూర పదిపైసలు..." అంటూ అరుస్తున్నారు.

నేను జ్ఞాపకం చెయ్యకముందే "శేరెంతరా అబ్బాయ్!" అనడిగింది.

"శేరుతెక్కనమేం అమ్మం" అన్నాడువాడు

"ఏం? "



భారతదేశపు ఐదవ రాష్ట్రపతిగా శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఆగస్టు 24వ రాష్ట్రపతి భవన్ దర్బార్ హాలులో ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం.

"గిట్టుబాటు కాదు."

"అవసరంరా అబ్బీ. ఎట్లాగో రెండు శేర్లియ్యి..." అంది అమ్మమ్మనీరుకారిపోతూ.

"శేరు మూడు రూపాయిలు." అన్నాడు పూలబ్బాయి.

నాకు నవ్వొచ్చింది. పక, పక నవ్వేశాను.

అమ్మమ్మ చుర్రుమని చూసింది. నేను నోరు మూసేశాను.

"బజార్లో రూపాయేగదరా అబ్బీ!" అంది అమ్మమ్మ.

"అక్కడే కొనుక్కోండి పోయి..." అన్నాడు వాడు హేళనగా.

అమ్మమ్మకి కోపం వస్తూవుంది.

ఇంతలో మావూరు వెళ్లేబస్సు వచ్చిప్లాట్‌ఫారంమీద నిల్చుంది. జనం ఎక్కుతున్నారు.

'అమ్మమ్మా! బస్సువచ్చేసిందే!' అన్నాను.

"వెధవ బస్సు. వస్తేవచ్చిందిలే." అని విసుక్కుంది.

నేను బిక్కమొఖం వేసుకుంటూ నిల్చుండిపోయాను. అందరూ బస్సెక్కుతున్నారు. సీట్లుంటాయో లేదో? తీరా సీటు లేదంటే నిల్చోని చావాలి.

"పద బజారు కెళ్లి కొనుక్కుందాం. మరీ ఇంత విడ్డూరమా? శేరుకి రెండురూపాయిలు ఎక్కువా? ఇంత అన్యాయంటరా అబ్బీ!..." అని గొణుక్కుంటూ దారి తీసింది

"మళ్లీ అంతదూరం నడవాలా?" అన్నాను ఏడుపు మొఖంతో.

"ఎంత దూరమే పిచ్చి కొయ్యా! ఈ దూరం నడవ లేవూ... నీ అంతున్నప్పుడు పదిమైళ్లు నడిచేదాన్ని. మంచి దానివికదూ! నీకు చెరుకు రసం ఇప్పిస్తా!..." అంది

నాకు ఈగలు జ్ఞాపకం వొచ్చి "ఛీ, నా కొద్దు. ఈగలు" అన్నాను.

"ఈగ లెక్కడే వడ పోస్తారుగా" అంది

"నా కొద్దు."

"పోన్లే..."

"నాకు ఐస్ క్రీమ్ కావాలి."

వినీ, విననట్లు "వూఁ" అనిమాత్రం అంది

కాళ్లీడ్చుకుంటూ పూలకొట్ల దగ్గరికి వెళ్లేసరికి మా వూరి శివాలయం పూజారి రాంబొట్లు కన్పించాడు.

ఆయనతో అరగంటసేపు మాట్లాడుతూ కూర్చుంది.

నాకు కాళ్లు పీక్కుపోయి, రోడ్డుప్రక్కన పేవ్‌మెంట్ మీద చతికిలబడ్డాను.

"ఏడింటికే ఆఖరి బస్సు, ఆ తర్వాత బస్సు లేదు..." అంటున్న రాంబొట్లు మాటలు నాకు వినిపించాయి.

అప్పటికి బాగా చీకటి పడిపోయింది టైమెంతయిందో తెలియదు.

"పదవేవ్ ఏడయిందట..." అని గావుకేక పెట్టింది.

**పాఠ్య పుస్తకాల్లో వింతలు.**

ప్రభుత్వం అచ్చు వేస్తున్న పాఠ్య పుస్తకాల ఖరీదు చాలా ఎక్కువ వుండడమేగాక, అందులో విషయాలను విషమంగా రాస్తున్నారని రాజ్యసభలో లోక్‌నాద్ మిశ్రా అన్నారట. కాశ్మీరు సోవియెట్ యూనియన్‌కు చేరినది అనీ, ఆకాశము నల్లగా వుండును అనీ మధ్యప్రదేశ్‌కు చెందిన కొన్ని ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో వున్నదని ఆయన అన్నారట.

**లక్షలు డెమరేజీయా!**

ఉత్తరప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన ఎలక్ట్రికల్ పరికరాలు అనేక రైల్వే స్టేషనులలో చాలాకాలంగా అతీగతీలేకుండా పడున్నాయట. ఈ పరికరాల మీద రైల్వే వారికి విద్యుచ్ఛక్తి బోర్డు లక్ష రూపాయలు డెమరేజి (వెంటనే తీసుకోనందుకు ఆ స్థలానికి అద్దెవంటిది) కట్టాలంట. మొత్తం పరికరాల విలువ ఏడుకోట్ల రూపాయలట. ఈ లెక్కనసలు ఆ పరికరాల విలువ దాటేపేదూ?

**దిగంబర మహాసభ డిమాండ్స్!**

ఈ సారి ఒలింపిక్ పందాలలో పాల్గొనే ఆటగాండ్రందరూ దిగంబరులై ఏల పాల్గొనరాదు అని ప్రపంచ దిగంబర మహాసభ చర్చించిందట. ఈ సభకు హాజరైన 22 దేశాల దిగంబరులూ యీ విషయాన్ని ఒప్పుకున్నారట. తమ దేశం పేరు, పతాకం వున్న బాడ్జీలు ఆటగాళ్ళు మెడలో వేసుకోవచ్చని కూడా వారు సూచించారట. గ్రీసులో ఒకానొక రోజుల్లో ఆడిన రీతిగా యీ ఆటలు దిగంబరులై ఆడాల్సిందేనని వారు తీర్మానించారట—ఒలింపిక్కాట్లకెళ్దామా!

**అడ్వకేట్లు ఆడవారినే మోసగించుటా!**

మద్రాసులో 58 ఏళ్ళ సుందరపాండ్యన్‌అనే ఒకాయన కొత్తరకం దొంగతనాలుచేసి చివరికిపట్టుబడిపోయాడట. ఆయనకేవలం అడ్వకేట్ల(లాయర్ల) యిళ్లకు వారు లేని సమయంలో వెళ్లి ఆడవారిని పిలిచి, నెయ్యి గాని, వెన్నగానీ కొనమని వప్పించి, గిన్నెలు తీసుకుని బండి బయటుంది అన్న వంకతో గిన్నెలు అన్యాక్రాంతంచేసేవాడట. ఈయన్ను అపహరింపబడ్డ గిన్నెలనూ పోలీసు పట్టుకుందిట.

**వృద్ధుని విద్యా వ్యాసంగం!**

ప్రొఫెసరు లక్ష్మణరామచంద్ర కులకర్ణి అనే ఆయన ప్రవరసేన మహారాజా రచించిన 'సేతుబంధన' మీద రిసర్చి చేసి 1972 లో నాగపూరు విశ్వవిద్యాలయానికి పంపితే వారాయనకు మొన్ననే పి. హెచ్‌డి యిచ్చారట. ఇప్పుడు కులకర్ణి గారికి 89 ఏళ్లట. "అయితే యేం? వయస్సుకు చదువుకు ఏ విధమైన సంబంధమూ లేదు" అన్నారట ఆయన—హాపునవ్వును.

**చేపల ఉత్పత్తి పెరిగిందా?**

నెల్లూరు జిల్లా సింగపేటకు చెందిన అల్లూరు రామన్న చెరువులో యీ ఏడు రు. 30,035 రూపాయల విలువ చేసే 10834 కిలోల చేపలు దొరికాయట. ఇన్ని చేపలు ఏ నీడూ, ఏ నాడూ దొరకలేదట. ఈ విషయాన్ని మత్స్య పరిశ్రమ శాఖ అసిస్టెంటు డైరెక్టరు గారన్నారట.

---

ఈ సారి మాత్రం రిక్షా కేకేసింది.

"ముప్పావలా ఇయ్యండి" అన్నాడు రిక్షా అబ్బాయి.

"అరణాలిస్తా!" అంది అమ్మమ్మ.

మాట్లాడకుండా వెళ్లిపోయాడు.

ఇంకో రిక్షా వాలా 'రూపాయి'అన్నాడు.

ఆ కోపంలో అమ్మమ్మ వాడిని తిట్టి, శాపనార్థాలుపెట్టి ముప్పావలాకి బేరమాడింది.

నాకు కూల్‌డ్రింక్ ఇప్పించనే లేదు.

తొందరగా పోనివ్వమని రిక్షా అతన్ని తొందర పెట్టింది! తీరా బస్టాండ్‌కి వెళ్తే మా వూరు బస్సు వెళ్లిపోయింది.

వుసూరు మంటూ అక్కడే చతికిలబడిపోయింది అమ్మమ్మ.

"ఏం జేద్దామే అమ్మాయ్!" అంది తేలు కుట్టిన దొంగలా కూర్చుని.

నేను ఏడుపు మొఖం పెట్టుక్కూర్చున్నాను.

బస్ కాస్తా వెళ్లిపోయింది.

పదకొండింటికి పెళ్లి.

అప్పుడే ఏడున్నర దాటిందేమో!

అసలు అక్కయ్య పెళ్లి చూస్తానో లేదో? అని దిగులు పట్టుకుంది.

అమ్మమ్మ మీద మండిపోయాను.

కాలం గడిచేకొద్దీ నాకు ఆరాటం ఎక్కువయింది.

ఏమీ చేయలేక బావురుమని ఏడ్చాను.

నేను ఏడవడం మొదలుపెట్టేసరికి

## మాలతి పెళ్లి—మల్లెపూలు

అమ్మమ్మలో కదలిక కలిగింది. మొఖం కొంత నల్లబడింది.

అక్కడ బస్సు కండక్టర్లలోనూ, బస్సు కూలీలతోనూ మా వూరు బస్సు గురించి మొత్తుకుంది.

టాక్సీలో వెళ్లమని సలహా చెప్పారు.

బస్టాండ్ నుంచి బైటికొచ్చి టాక్సీని పిలిచింది.

"ముప్ఫై రూపాయి లివ్వండి." అన్నాడు డ్రైవరు.

గుండె ఆగిపోయినదాన్లా "అమ్మో!" అంది.

ఎవర్నడిగినా పాతిక రూపాయిలు తక్కువ చెప్పలేదు.

"ఈ పాటికి పీటల మీద కూర్చుంటారో ఏమో! తొందరగా వెళ్దామే." అన్నాను.

'తెయ్' మని ఇంతెత్తు ఎగిరి "ఛా... నోర్మూయ్" అంది.

నాకు కోపం వచ్చి ఏంచెయ్యలేక పెద్దగా ఏడ్చాను.

ఆఖరికి ఇరవై రూపాయిలకు ఒక టాక్సీ కుదిరింది.

కసి కొద్దీ నా రెక్క పట్టుకుని అందులో కూలేసింది అమ్మమ్మ.

రైలింజనంత మోతతో బయల్దేరింది బండి. అది మా వూరు చేరుతుందో లేదో నని అనుమానం వేసింది. ఎక్కడా ఆగకుండా పోతే కొబ్బరికాయ కొడతానని దేవుడికి మొక్కుకున్నాను.

దేవుడికి నా మొర విన్పించినట్లు ఎక్కడా ఆగకుండా మా ఇంటి ముందు ఆగింది టాక్సీ.

అప్పటికీ పందిరంతా హడావుడిగా వుంది. భోజనాలు రెండోపంక్తి జరుగుతోంది.

అమ్మ మా కోసమే ఎదురు చూస్తూ వుంది.

"ఇంతసేపున్నారేం?" అంది.

"ఆ వచ్చినాడు నెక్లెస్ ఇస్తేగా?" అని చిన్న అబద్ధం ఆడింది అమ్మమ్మ.

"మల్లెపూలు తెచ్చారా?"

"ఆఁ..."

అమ్మ పొట్లాం విప్పిచూసి "బాగున్నాయే పెద్ద మొగ్గ. పందిరి మల్లె అనుకుంటాను ఎలా ఇచ్చారు శేరు?" అంది.

"శేరు రూపాయి." అంది అమ్మమ్మ.

"లేదు శేరు పదకొండు." అన్నాను నవ్వుతూ.

అమ్మమ్మ నా వంక పెద్దపులిలా చూసింది. "దాని మొఖం ..." అంటు వెళ్లిపోయింది లోపలికి.

నేను జరిగిందంతా అమ్మకి చెప్పాను.

అంతా విని అమ్మ విరగబడి నవ్వింది.